
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


మంగళవారం 15 ఏప్రిల్ 2025


## డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన దిశగా నేటి యువత నడుం బిగించాలి : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



చిన్నశంకరంపేట: మేజర్ న్యూస్ ....బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకోని యువభారత సమాజం ముందుకు సాగాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం చిన్నశంకరంపేట మండలం, మిర్జాపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అలాగే మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ, డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ భారత రాజ్యాంగ నిర్మాత, భారత పౌర హక్కులకు మార్గదర్శకుడు. అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్, ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం అవిశ్రాంత కృషి చేశాడని స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ రూప శిల్పిప్రదాత అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన ప్రపంచ జ్ఞాని గా ప్రసిద్ధి చెందిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పోతరాజు మనోజ్ అంబేద్కర్ సంఘం జిల్లా బాధ్యులు బందెల సాయిలు మాజీ సర్పంచ్ శ్రీమాన్ రెడ్డి,రాజిరెడ్డి, అంబేద్ సంఘం గ్రామ అధ్యక్షుడు సాయి శేఖర్, మాజీ ఎంపీటీలు బోయిని అరుణ ప్రభాకర్, కర్రే కృపావతి యాదగిరి, మాజీ సర్పంచ్ లు పోతరాజు జనార్ధన్, శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ కమిటీ సభ్యులు, మురళి మాదిగ, కర్ర సత్తయ్య కర్రే సత్తయ్య ,కొత్తింటి సిద్ధిరాములు సంజీవులు యాదగిరి పెద్దులు జైపాల్ రాజు, లక్ష్మణ్, డప్పు నర్సింలు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్

**: డిఆర్ఓ భుజంగరావు**

**-విద్యను అందరికీ చేరువ చేయడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఆదర్శప్రాయమైనది**




మిగతా 8లో




## మహనీయుల చరిత్రను చదవాలి

- మహనీయుల చరిత్ర చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుంది
- డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన

:టీజిఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి






మిగతా 8లో


## వరి మరియు జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




మిగతా 5లో


## అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం

**: ఎమ్మెల్యే సంజీవరెడ్డి**






మిగతా 4లో

# డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం





కొండాపూర్ మేజర్ న్యూస్: డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కొండాపూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత దేశానికి దిక్సూచి బడుగు బలహీన వర్గాల కోసం రిజర్వేషన్ కల్పించిన మహానీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆయన ఆశయ సాధన కోసం సైనికులమై పనిచేయాలని సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన గొప్ప మేధావి అని కొనియాడారు. ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు. ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించిన డాక్టర్ మోహన్ నాయక్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని జడ్ చెరువు తండా గ్రామానికి చెందిన తుకారం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. వారి కుటుంబం కటిక పేదరికంలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్, సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం నెలకు సరిపడా సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటున్న డాక్టర్ మోహన్ నాయక్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల్య మహారాజ్,లోక్య నాయక్, బాబియా నాయక్,రాహుల్,సంపత్, లీలా గ్రూప్ సభ్యులు రాజు నాయక్, ఉప సర్పంచ్ బాబు మహేందర్, తారాసింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల వ్యాప్తంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సోమవారం ప్రభుత్వ కార్యాలయాలలో అధికారికంగా చేపట్టారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో ప్రజాసంఘాలు దళిత సంఘాల నాయకుల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బడుగు బలహీనల వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రతి ఒక్క పౌరుడు ఆ మహనీయుని ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షుడు టంకరి లక్ష్మణ్,మాజీ సర్పంచ్ కోమ్మట సత్యనారాయణ,తాజా మాజీ ఉ



పసర్పంచ్ కొమ్మట బాబు,అమర్,బండారి ఎల్లం,బండారి ప్రశాంత్,కొమ్మటసుధాకర్,సిద్ధరామిరెడ్డి, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,వెంకటేష్ గౌడ్,గరుగుల సుధాకర్,చల్మేటి నరేందర్, జాల పోచయ్య,పంజా బాబు,అర్జున్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి

తూప్రాన్: మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో అంబేద్కర్ భారత రాజ్యాంగం స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఒంటరి ప్రతాపరెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాజీ కౌన్సిలర్లు వేరువేరుగా డాక్టర్ అంబేద్కర్ కి వేరువేరుగా నివాళులు అర్పించారు, అంబేద్కర్ సంఘం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్





చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి బస్టాండ్ నుంచి ర్యాలీతోని నర్సాపూర్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి దగ్గరికి ర్యాలీగా వచ్చి డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వారు నివాళులర్పించారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించిన గొప్ప మహనీయుడని ఆయన చేసిన సేవలే మరువలేని అని ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నర్సింగ్ రావు, కౌన్సిలర్లు మాజీ మామిడి వెంకటేష్ ,అంబేద్కర్ సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు. తలారి మల్లేష్, ఏర్పుల లక్ష్మణ్, ప్రవీణ్ , శ్యామల అశోక్, ప్రభాకర్ రెడ్డి, మన్నె శ్రీనివాస్, చింతల దశరథ, నర్సింలు, ఉపేందర్ , తదితరులు పాల్గొన్నారు,

# నిజాంపేట ఎస్ఐ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన బండి.రాజేష్, ను వెంకటాపురం (కె)గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఝాన్సీ లిగాపూర్అం బేద్కర్ 135వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహంతో పాటు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాయంపేట పట్టణంలోని మెదక్ రోడ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహనికి పార్టీలకు అతీతంగా నాయకులు తరలివచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సంఘాలు యువజన సంఘాలు వేడుకల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే గౌరవం అన్నారు. నేటి యువతకు ఆయన జీవిత చరిత్ర ఎంతో ఆదర్శంగా ఉపయోగపడుతుందని పలువురు నాయకులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేశం కోసం రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర పోషించి, భవిష్యత్తు తరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని కుల,మత, వర్గ, వర్ణ ,స్త్రీ, పురుషుల తారతమ్యం లేకుండా అందరికీ మేలు జరిగేలా రాజ్యాంగ నిర్మాణం చేయడంలో ఆయన పాత్ర ఎనలేనిది అన్నారు. ఆయన రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని వర్గాలు తమ తమ బాధ్యతలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయన జీవిత చరిత్రను చదవడం వల్ల విద్యార్థులు, యువకులు దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని పలువురు నాయకులు, మేధావులు పేర్కొన్నారు.

# ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు

రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు. భారత రాజ్యాంగం నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి పురస్కరించుకొని రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ గాజుల బాబు చౌరస్తా మెయిన్ షాపింగ్ సెంటర్లో ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సెక్రెటరీ షేక్ అబ్దుల్ గని మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,వర్తక సంఘం సభ్యులు తదితరులు పాల్గొని అంబేద్కర్ జయంతి నీ ఘన నివాళి అర్పించడం జరిగింది.





## మండలం లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సదాశివపేట మండల శాఖ ఆధ్వర్యంలో బొబ్బిలిగామ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కర్ణం ఆదిత్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మాత్రమే కృషి చేస్తుంది మరియు అంబేద్కర్ కి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇచ్చి బిజెపి ప్రభుత్వం గౌరవించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు దర్జీ సుధాకర్, కార్యవర్గ సభ్యులు అంబదాస్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మొగులయ్య, సీనియర్ నాయకులు నాగరాజు, భరత్, హరీష్, జగన్నాథ్ రెడ్డి, సుభాష్, ప్రసాద్ కుమార్, నవీన్, కాశీనాథ్, మధు, శేఖర్ మరియు గ్రామ బుతు అధ్యక్షులు ముఖేష్, అనిల్, గ్రామ సీనియర్ నాయకులు గోపాల్, అంబేద్కర్ యువజన



సంఘం సభ్యులు బాలరాజ్, వినయ్, అశోక్, గ్రామ మాజీ సర్పంచ్ కుమార్ మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెగిక్ టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వారు దేశానికి చేసినటువంటి సేవలను కొనియాడినారు. అగ్రవర్ణము అట్టడుగు వర్ణము అనేటటువంటి తేడా లేకుండా అందరికీ రాజ్యాంగం యొక్క ఫలాలు అందించిన మహోన్నత వ్యక్తి రాజ్యాంగబద్ధంగా అందరికీ కూడా పరిపాలన వ్యవస్థలో పాలుపంచుకునే అవకాశం కల్పించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గోంగులూరు ప్రభు, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్లు అరుణ్ కుమార్, శంకర్ గౌడ్ గుండు రవి కుమార్, నాగరాజు గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు రాములు గౌడ్, సాబేర్



మంజీర రైతు సమాఖ్య అధ్యక్షుడు తుమ్మల పల్లి పృథ్వీ రాజ్, కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, శరత్ చంద్ర గుప్త, ముగిటి భరత్, విరన్న స్వామి, రఘువేంధర్, వాజిద్, తుకారాం, లడ్డు, వెంకన్న, జావేద్, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి : మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్



తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పడాలపల్లి లో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు కానుకుంట బాబు, ఉపాధ్యక్షులు నిరంజన్ దాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ గారు అంబేద్కర్ గారిని పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ గారి రాజ్యాంగం ద్వారా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీలు రాజ్యాంగపరమైన హక్కులు పొందుతున్నామని స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని సామాన్య వ్యక్తులు కూడా రాజ్యాంగ పదవులు ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని ఈరోజు మహిళలు, కార్మికులు, కర్షకులకు తమ హక్కులు పొందుతున్నారంటే దానికి ప్రధాన కారణం అంబేద్కర్ గారే అనే విషయాన్ని మరోసారి గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమాన బీసీ నాయకులు మట్టెల ఆంజనేయులు, గండి మల్లేష్, లంబ వెంకటేష్, బొంది మహేష్, లంబరాజు, బొంది రంజిత్ కుమార్, బొంది మల్లికార్జున్, లంబరాజు, వి నరేష్, ఎల్ ప్రదీప్, కే కిరణ్, వి మహేష్, ఈ స్వామి, ఎం నాగరాజు, ఎల్ ప్రదీప్ పాల్గొన్నారు అదేవిధంగా అంబేద్కర్ సంఘం సభ్యులు నీరుడి రాజు, కానుకుంట సురేష్, కానుకుంట సుదర్శన్, ముఖద్దం హేమాద్రి, ముఖద్దం సుధాకర్, ముఖద్దం నర్సింగరావు, మాసాయిపేట శ్రీనివాస్, కానుకుంట నవీన్, నీరుడి బెన్నీ, కనుకుంట వంశీ, దప్పు బిక్షపతి, దప్పు స్వామి, ముంద్రాతి పెంటయ్య,

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం
### : మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీలోని రెండో వార్డు బీసీ కాలనీలో నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ 134'వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి, స్థానికులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చంద్రారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... నవయుగ వైతాళికుడు సామాజిక సమతా స్ఫూర్తి, సమున్నత విజ్ఞాన మూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కీర్తించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ,



మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, మాజీ వార్డు సభ్యుడు భాస్కర్, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, రాజ్ గోపాల్, రవీందర్ రెడ్డి, చక్రపాణి, వెంకటయ్య, తాహీర్, యువజన నాయకులు అబ్దుల్ బషీర్, సంజీవ్, నాగరాజు, వెంకట్, బాలయ్య, బీరప్ప, నాని, సందీప్, కార్యకర్తల కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్135వ జయంతి వేడుకలు

నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సోమవారం శ్రీపాద ట్రస్ట్. చైర్మన్ శ్రీధర్ గుప్త చేతుల మీదుగా, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పైడి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బడుగు బలహీనల వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రతి ఒక్క పౌరుడు ఆ మహనీయుని ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో. అంబేద్కర్ సంఘం నాయకులు నీరుడు బిక్షపతి . ఆంజనేయులు. అంగన్వాడి టీచర్ జ్యోతి ఆశా వర్కర్ రాణి. నాయకులు ప్రభాకర్ విష్ణు నందు పోచయ్య నర్సింలు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ జయంతి వేడుకలు



పటాన్ చేరు మేజర్ న్యూస్ : దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని.. పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు సిఐ వినాయక్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, వెంకటేష్, నర్రా బిక్షపతి, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## గంగపుత్ర ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు





రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గంగపుత్రుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ గంగాభవాని విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాలు గంగపుత్రలు జలపందిరి, డప్పు చప్పుల మధ్య పోతరాజుల విన్యాసాల తో ఊరేగింపుగా తరిలారు. ఈ బోనాల కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి, హాజరయ్యారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆయనను గంగపుత్ర సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగపుత్ర కులస్తులందరూ మమేకమై గుడిని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని గంగాభవాని మాతకు ధూప దీప నైవేద్యాలను ప్రతిరోజు సమర్పించాలన్నారు. ఆ అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మహేష్,గెరిగంటి నర్సింలు,మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్,మాజీ ఎంపీటీసీ చింతల స్వామి, మావురం రాజు నాగరాజు,రాములు గౌడ్,రంజిత్ గౌడ్,కనకరాజు, సోమ్లా నాయక్,నగేష్, గంగపుత్ర కుల సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల పరిధిలోని శాకపూర్ గ్రామం లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఈరోజు ప్రపంచం మేధావి భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి వారిని స్మరించుకొని నివాళులర్పించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో మరియు సామాజిక సమానత్వం కోసం పోరాడడంలో ఆయన కీలకపాత్రను గౌరవిస్తూ దేశవ్యాప్తంగా ఈరోజు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆయన రచించిన రాజ్యాంగం పట్ల మరియు వారి పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై భీమ్ జై బాబు జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాజ్యాంగా రక్షణ కోసం అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని అది మన అందరి బాధ్యతని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడారు ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ సీనియర్ నాయకులు రాధా కిషన్ సెట్ ప్రవీణ్ గౌడ్, సుదర్శన్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ మాజీ ఎంపిటిసి లింగారెడ్డి మాజీ సర్పంచ్ జింకల వెంకటేశం మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి గ్రామ ప్రజలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు







## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ పాల్గొని ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ విగ్రహానికి పూలామాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని ప్రపంచం గుర్తించిన మేధావి అని, అంటరానితనం పై వీరోచిత పోరాటం చేసిన గొప్ప తిరుగుబాటుదారుడని అన్నారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించి, అందరికీ సమాన హక్కులు కల్పించారని, ఓటు అనే ఆయుధాన్ని దేశ ప్రజలకు హక్కుగా ఇచ్చారని, దేశం కోసం ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ఉమా, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, చింత సాయినాథ్, రాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు వీరేశం, శ్రీనివాస్, దిడిగి నగేష్,నాగుల విజయ్ కుమార్, భారడి శివ, నర్సిములు, మునిపల్లి మనోహర్ బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం తో పాటు అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కొల్చారం ఎస్సి కాలనీ రోడ్లో లో గల అంబేద్కర్ విగ్రహానికి కేటాయించిన స్థలంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి జెండా ఎగరవేశారు జై భీమ్ జై భీమ్ జై అంబేద్కర్ అంటూ నినాదాలు చేసి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర మాట్లాడుతూ అంబేద్కర్ ఆ రోజుల్లో మెట్రిక్ చదివి పాసైన మొట్టమొదటి వ్యక్తి అంబేద్కర్ అంబేద్కర్కి 35 డాక్టర్ రేట్లు వచ్చాయి ప్రపంచంలోనే గొప్ప వ్యక్తి అని తెలియజేశారు అనంతరం జై భీమ్ జై అంబేద్కర్ నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి ఈ కార్యక్రమంలో సంజీవరావు జూలకంటి సంగమేశ్వర్ కొల్చారం తాజా మాజీ సర్పంచ్ రాజా గౌడ్ బి ఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ బిజెపి నాయకులు రాజేందర్ గౌడ్ దోమకొండ సత్యం నిమ్మ గళ్ళ అంజం కొల్చారం



బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ గౌడ్ చిన్న రాములు పాండ్ర వెంకటేశం చత్రపతి యువసేన అధ్యక్షుడు సాకేత్ ఎర్రోళ్ల శీను శివయ్య దోమకొండ శేఖర్ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయన సేవలు త్యాగాలు దేశానికి చిరస్మరణీయంగా నిలుస్తాయని, సమాజంలో సమానత్వానికి, విద్యకు, హక్కుల కోసం పోరాడిన మహోన్నత నాయకుడిని ఈ తరం తరాలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే నేటి యువత ముందుకు సాగాలని, న్యాయం, సమానత్వం స్వాతంత్ర్యం అనే విలువలు మన సమాజానికి బలాన్ని ఇస్తాయని ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు అంబేద్కర్ ఎవరు ఒకరికి సొంతం కాదు అంబేద్కర్ అనే మహానీయులు అందరివాడు అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్టణ సుధాకర్ రెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షట్కర్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మండల పార్టీ అధ్యక్షుడు తహేర్ సీనియర్ నాయకులు వినోద్ పాటిల్ మాజీ ఎంపిటిసి పండరెడ్డి ఎస్సీ సోదరులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## వడగండ్ల వానకు కడగండ్లపాలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం కాస్త తడిసి ముద్దయిపోయింది. చేతికొచ్చిన పంట కాస్త తడిసి ముద్ద కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయి బోరున పిలపించారు. కొనుగోలు ప్రారంభించక పోతే ఇలాంటి వర్షాలకు మరింత తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని అధికారులు వెంటనే కొనుగోలు ప్రారంభించి ధాన్యం తూకం వేయాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ పిఏసిఎస్ చైర్మన్ సంగారెడ్డి సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్, సుదర్శన్ సంగయ్య యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ సంతోష్ రెడ్డి మాజీ సర్పంచ్ సంగయ్య ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ సాయి చరణ్ సంసాన్ నాగయ్య జీవులు రాములు ప్రవీణ్ స్వామిదాస్ బాలరాజ్ లైన్ మెన్ ప్రవీణ్ సిమోన్ సాయిలు గ్రామ ప్రజలు ఎస్సీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ అందరివాడు

### మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు
### -ఊరూరా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఆందోల్ మేజర్ న్యూస్ : అంటరాని జాతిలో పుట్టిన అంబేద్కర్ అన్ని వర్గాల కోసం అహర్నిశలు శ్రమించి, సంపన్న మనవాదులతో పోరాటాలు చేసి భారతీయ బతుకుల్లో వెలుగును నింపినడని జోగిపేట మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ఆయా పార్టీల నాయకులు కొనియాడారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన అడుగులోనే మనమందరం నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, రంగ సురేష్, రేఖా ప్రవీణ్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# వరి మరియు జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్రంలో మరియు మునిగేపల్లి గ్రామంలో సోమవారం డీసీఎంఎస్ మరియు నారాయణఖేడ్ సొసైటీ ద్వారా వరి ధాన్యం మరియు జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు గతంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇష్టానుసారంగా తరుగు పేరు మీద 6





నుంచి 7 కిలోల తరుగు తీసేవారని రైతులకు ఎంతో నష్టం చేసేవారని కానీ మా ప్రభుత్వం మరియు నేను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఒక్కటిన్నర కిలోల కన్నా ఎక్కువ తరుగు తీయొద్దని అధికారులకు చెప్పడం జరిగింది అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు దీనివలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అదేవిధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన రెండు నుంచి మూడు రోజులలోపే రైతుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయని మరియు సన్న వడ్లు పండించే రైతులకు అదనంగా 500 బోనస్ను మా ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ రాధా కిషన్ సెట్



మాజీ ఎంపిటిసి లింగారెడ్డి పండుగ కిష్టయ్య శంకర్ పిఏసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి సీనియర్ నాయకులు వినోద్ పాటిల్ రమేష్ చౌహాన్, జింకల వెంకటేష్, మిస్కిన్ పాటిల్ మరియు అధికారులు నిజాంపేట్ మునిగేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలోని తిరుమలపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు బాధ్యతలు అందించిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.. భారత దేశ స్వాతంత్ర అనంతర కాలంలో ప్రపంచానికి ఆదర్శవంతమైన స్వయం పాలన కోసం గొప్ప రాజ్యాంగాన్ని అందించారని పేర్కొన్నారు.. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం.. ఆర్థిక సామాజిక రాజకీయ తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమన్యాయం దక్కేల రాజ్యాంగాన్ని పొందుపరచడంలో అంబేద్కర్ చేసిన సేవలు మహోన్నతమైన వని పేర్కొన్నారు.. జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి వివరిస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత మురళి పంతులు.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్. నాయకులు నారా



గౌడ్ సుభాష్ గౌడ్.. రాజన్ గౌడ్.. గంగారెడ్డి శ్రీశైలం . శ్రీనివాస్.. డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి టెంకటి సంగమేశ్వర్.. అంబేద్కర్ యువజన సంఘం జై భీమ్ యూత్ బాధ్యులు శివ సాయిలు నాందేడ్ దుర్గయ్య సంగమేశ్వర్.. తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి




నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని షట్కర్ ఫంక్షన్ హాల్ లో ఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమై ఈనెల 27 తేదీన వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ గురించి వారికి దిశా నిర్దేశం చేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు నవాబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ లు సంగప్పా, వెంకటేశం, రాజు, సల్మాన్ కృష్ణ, ప్రసాద్, జైపాల్ రెడ్డి, సాయిలు, రవీందర్ మాజీ ఎంపిటిసిలు భూపాల్, రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సింలు ముదిరాజ్, టీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ నాయకులు లక్ష్మణరావు, శ్రీనివాస్, మచ్చేందర్ ముదిరాజ్, పోచయ్య, జైపాల్, రాములు, సురేష్ శంకర్ నాయక్, సాయ గౌడ్,ఇస్మాయిల్, అబ్బూ పటేల్, రాజీరెడ్డి, శ్రీధర్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# నర్సాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : అంబేద్కర్ జయంతి వేడుకలు నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్క్ లో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు ఈ కార్యక్రమంలో సత్యం గౌడ్ సూరారం నరసింహులు భోగ శేఖర్ బిక్షపతి జ్ఞానేశ్వర్ రాకేష్ రింగుల ప్రసాద్ ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు

# క్షతగాత్రులను పరామర్శించిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ వసర్ గ్రామంలో శ్రీ నరేంద్ర మహారాజు గారి పాదుక పూజా కార్యక్రమంలో భాగంగా భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగ ఒక్కసారిగా పెద్ద ఇదురు గాలులు రావడంతో అక్కడ ఏర్పాటు చేసిన టెంటు యొక్క పైపులు పైకి ఎగిరి భక్తులపై పడడంతో వారికి గాయాలయ్యి నారాయణఖేడ్ ప్రభుత్వా ఏరియా ఆసుపత్రి లో చేరగా ఇట్టి విషయం తెలుసుకున్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హుటాహుటిన ఆసుపత్రి కి వెళ్లి ప్రమాదానికి గురైన వారి దగ్గరకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆసుపత్రి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కి ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు వారి వెంట శివాజీ పాటిల్, జైవంత్ పాటిల్, బాబు రావు,విఠల్ రెడ్డి, ప్రకాష్ రావు మరియు వసర గ్రామ పెద్దలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వట్టిపల్లి మండలంలోని, అన్ని గ్రామాలలో, బాబాసాహెబ్ అంబేద్కర్, జయంతి ఉత్సవాలు

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : భీంరావు రాంజీ అంబేద్కర్ ,జననం 14 -4 -18 91. మరణం 6 -12- 1956 .ప్రముఖ న్యాయవాది. ఆర్థిక శాస్త్రవేత్త. సంఘసంస్కర్త. అంటరానితనముపై అలుపెరుగని సమరం. వట్టిపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో( భారతరత్న )రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ అంబేద్కర్, జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించినారు. పలువురు వక్తలు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలసిద్ధికై మనమందరం పాటుపడాలన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, సాధించాలన్నారు. పేద ఇంటిలో పుట్టి ,స్వయంకృషితో ఎదిగి ,తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు. ఆత్మగౌరవంతో బ్రతకడం ,మంచి నడవడి నేర్చుకోవాలన్నారు .అంబేద్కర్ జీవితం మనకు ఆదర్శప్రాయం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, అభిమానులు, ప్రజలు ,పాల్గొన్నారు.



# అంబేద్కర్ జన్మదిన వేడుక సందర్భంగా నివాళులర్పించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి







రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వారికి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి మ్యాక్ సొసైటీ ESI రోడ్ మరియు మ్యాక్ సొసైటీ కాలనీ లో గల అంబెడ్కర్ విగ్రహానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మ్యాక్ సొసైటీ కాలనీ ఏర్పాటు చేసిన జై భీం జెండా ను కార్పొరేటర్ గారు ఆవిష్కరించారు.అంతకు ముందు రామచంద్రపురం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పటాన్చేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు.వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావాల్సిన అవసరాలను, హక్కులను తెలిపిన గొప్ప మహా నాయకుడు అని ,ప్రజలకు రిజర్వేషన్లు, హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎవరెవరికీ ఎంత రిజర్వేషన్ల ప్రకారం వేతనాలు తీసుకోవాలో, సమాజంలో ఎలా నడుచుకోవాలో, రాజ్యాంగంలో క్లుప్తంగా రచించి ప్రజలకు అందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కార్పొరేటర్ గారు కొనియాడారు. ఈ కార్యక్రమానికి రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య ,సర్కిల్ మరియు డివిజన్ బి.అర్.ఎస్ నాయకులు,మహిళ సంఘాల నాయకురాలు ఇతరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి మరియు బీరప్ప స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

రామచంద్రపురం మేజర్ న్యూస్ :పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధి లో కురుమ సంఘం ఆధ్వర్యం లో నిర్వహించిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి మరియు బీరప్ప స్వామి కామరాతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు , పటాన్చెరు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు.హరీష్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం





లో మాజీ సీఎం కే.సి.ఆర్ గారు కురుమ సంఘం కు ఎకరం భూమి కేటాయించడం జరిగింది అని గుర్తు చేశారు.వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందని అని అన్నారు.ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మల్లికార్జున స్వామి దేవాలయ ఉత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండి సుఖశాంతులతో ఉండే విధంగా దేవుడు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి,జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్లు,బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో నివాళులర్పించిన కార్పొరేటర్ పుష్పా నగేష్

రామచంద్రపురం మేజర్ న్యూస్ :సమసమాజ స్వాప్నికుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రామచంద్రపురం డివిజన్ మెయిన్ రోడ్ డైమండ్ పాయింట్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులతో,జై భీమ్ సభ్యులతో కలిసి పూలమాల వేసి నివార్లు అర్పించి,జెండా ఎగరవేసి,కేక్ కట్ చేసిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబెర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.ఈ సందర్భంగా ఆ మహనీయుని ఎనలేని దేశ సేవను కొనియాడుతూ.. వారితో కావలి సంజీవ,కావాలి నగేష్,ఐలాపూర్ ఐలేష్,హవీబ్,పీటర్,ఎల్వర్తి మల్లేష్,సామ్రాట్,సుంకు స్వామి,రఫీ,శివ,కుమ్మరి రాజు,మల్లయ్య,వెంకటేశ్వర్లు,మహిపాల్ గౌడ్,రవి గౌడ్,రవి నాయక్,హన్మంతు,రమేష్ తదితరులు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్: అనంతరం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తో కలిసి దళిత సోదరులు అంబేద్కర్ మరియు మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు నవాబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షేర్కర్,మాజీ సర్పంచ్లు సంగప్పా, వెంకటేశం,





రాజు, సల్మాన్, కృష్ణ, ప్రసాద్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మాల్గొండ,నాయకులు లక్ష్మణరావు, శివ కుమార్, శ్రీనివాస్, జైపాల్ నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు .

# వట్టిపల్లి రైతు వేదిక భూభారతి లాంచింగ్

## ప్రోగ్రాం లో పాల్గొన్న వివిధ గ్రామాల పెద్దలు రైతులు



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని రైతు వేదికలో భూభారతి ఉపయోగాలు, భూ సమస్యల పరిష్కారం, గురించి తెలుసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, ఎక్స్ ఎంపీపీ పత్రి విట్టల్, పెద్దపట్ల వినయ్ గౌడ్, దిగంబర రావు, శ్రీకాంత్ రెడ్డి, కాజా కళ్యాణ్ చక్రవర్తి, హర్షవర్ధన్ రెడ్డి, సిహెచ్ నరసింహారెడ్డి ,వీరారెడ్డి ,ఎన్ శ్రీధశీ, రైతులు పాల్గొన్నారు.

# డా .బీ ఆర్ అంబేద్కర్ కు గన నివాళ్లు



రామాయంపేట మేజర్ న్యూస్ : బీ.ఆర్.అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ రామాయంపేట డివిజన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విఠల్ నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ,సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఉమ్ల నాయక్,డివిజన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్,డివిజన్ గౌరవ అధ్యక్షులు రెడ్యా నాయక్,ఆర్థిక కార్యదర్శి నరేష్ నాయక్,రవి నాయక్,సీను నాయక్,రమేష్ నాయక్,కిషన్ నాయక్,భాస్కర్ నాయక్,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన

## భూ భారతి పోగ్రామ్ లైవ్ లో విక్షినిచ్చిన మండల నాయకులు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శివాయపల్లి గ్రామంలో సోమవారం రైతు వేదికలో లైవ్ లో పోగ్రామ్ లో మండల నాయకులు పాల్గొన్నారు ప్రతి విషయాన్ని శ్రద్ధ గా గమనించి ప్రతి విలేజ్ లో తెలియచేస్తాము అని తెలిపారు గత ప్రభుత్వం చేసిన తప్పులు ఇపుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అలాంటి తప్పులు జరగకుండా చూడడానికే భూ భారతి ని ప్రవేశ పెట్టారు అనితెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు సుధన్ నాయకులు దానం పల్లి నారా గౌడ్ ఎంపీటీసీ రాజు పట్టణ అధ్యక్షులు గంగారెడ్డి గాజు కుమార్ పెర్మల్ గౌడ్ అంజిరెడ్డి మండల్ యూత్ అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి ఏ ఈ ఓ లు అఖిల్ వినీత్ సుభాష్ శేట్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వెంకట్ గౌడ్ దండు పోచయ్య మల్లేశం వెంకటేశం మరియు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ధరణి స్థానంలో సులభమైన భూ భారతి పోర్టల్

## - సమస్యల తక్షణ పరిష్కారానికై ప్రత్యేక టోల్ నెంబర్ : టిజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి.



కొండాపూర్ మేజర్ న్యూస్ : భూ సమస్యలకు పరిష్కారం చూవడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్నీ తీసుకువచ్చి ప్రజలకు సిఎం రేవంత్రెడ్డి అంకితం చేశారని టిజిఐఐసి చైర్మెన్ నిర్మళరెడ్డి అన్నారు. సోమవారం కొండాపూర్లోని రైతు వేదికలో భూ భారతి చట్టం అమలును ప్రత్యక్ష ప్రసారం ద్వారా టిజిఐఐసి చైర్మెన్ నిర్మళరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్లు వీక్షించారు. ఈ నందర్భంటా టిజిఐఐసి చైర్మెన్ నిర్మళరెడ్డి మాట్లాడుతూ ధరణి పోర్టల్ కారణంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో భూ సమస్యలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యలు, భూ సమస్యలకు పరిష్కారం లభించేలా చట్టాన్నీ పకడ్బందీగా అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్నీ తీర్చిదిద్దారన్నారు. రెవెన్యూ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాలను ఏంపిక చేయగా సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మెన్ వై.ప్రభు, అగ్రికల్చర్ డివిన్ అధికారి వెంకట లక్ష్మి, తహశీల్దార్ ఆశోక్, ఎఓ గణేశ్, కాంగ్రెస్ నాయకులు నర్సింహ్మారెడ్డి, ప్రశాంత్ గౌడ్, అనిల్కుమార్, కిషన్నాయక్, ప్రభాకర్ తదితరులున్నారు.

# సంగారెడ్డిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**-రక్తదాన శిబిర ప్రారంభం - దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ**

కంది సూర్య మెజర్ న్యూస్ ....బహుజన నాయకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఇంద్రకరణ్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు నిత్యావసర సరుకులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. సదాశివపేట, నందికంది, పెద్దాపూర్ గ్రామాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్న చింతా ప్రభాకర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పెద్దాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా చేసిన సేవలు అపారమైనవే. సమాజంలోని ప్రతి ఒక్కరికి సమానత్వాన్ని ప్రసాదించిన మహానేత" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, నాగరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మల్లేశం, మహిపాల్ శ్రీనివాస్, విష్ణు, సాయిల్, వర్ధన్ రెడ్డి, మోహన్ రావు, రాజు, వెంకటేశం, కృష్ణ, ప్రభు





గౌడ్, జలేధర్, అశ్విన్, శ్రీకాంత్, విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# డా. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

## పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ...భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ "డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వానికి నిలువెత్తు ప్రతిరూపం. దేశ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర అపూర్వమైనది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, శివరాజ్ పాటిల్, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, ఆర్. వెంకటేశ్వర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఉద్రిక్తతల మధ్య విగ్రహా ఆవిష్కరణ

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల గ్రామంలో ఉద్రిక్తతల మధ్య విగ్రహా ఆవిష్కరణ కొల్చారం బస్టాండ్ నుండి కొల్చారం గ్రామంలోకి వెళ్లే దారిలో రాత్రికి రాత్రే అంబేద్కర్ విగ్రహం స్థాపించారు కొల్చారం గ్రామస్తులు సెక్రటరీ అంజయ్యకు కంప్లైంట్ ఇవ్వగా కుల్చారం సెక్రటరీ అంజయ్య మరియు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ మండల అధికారులు ఎస్సీ సెల్ అధ్యక్షులు మారెల్లి అనిల్ నచ్చ చెప్పిన వినకుండా రోడ్ లోనే విగ్రహాన్ని ఏర్పాటు చేశారు కొల్చారం ఊర్లోకి వెళ్లే రోడ్డు చిన్నదైనప్పటికీ ఊర్లోకి వచ్చి పోయే వాహనాలకు ఇబ్బందులు వస్తాయి అని చెప్పిన వినకుండా విగ్రహాన్ని ఆవిష్కరించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కొబ్బరి కాయలు కొట్టి జై అంబేద్కర్ జై భీమ్ అని నాదాలు



చేసి డీజే చప్పుడుతో ఊర్లోకి ర్యాలీగా వెళ్లారు ఈ కార్యక్రమంలో దోమకొండ షేకులు ఎర్రోళ్ల శీను శివయ్య రాజుగారి కృష్ణ నిరుడి శివయ్య బొల్లి రాజు బొల్లి షేకులు చౌటకూరి రాజు మహేందర్ నీరుడి శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సంబీబీదర్భంగా ఉచిత సహా పంక్తి భోజనాలు



కొండాపూర్ మేజర్ న్యూస్:- డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కొండాపూర్ మండల పరిధిలోని గిర్మాపూర్ మన్ సాన్ పల్లి గ్రామాలలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత దేశానికి దిక్సూచి బడుగు బలహీన వర్గాల కోసం రిజర్వేషన్ కల్పించిన మహానీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆయన ఆశయ సాధన కోసం సైనికులమై పనిచేయాలని సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన గొప్ప మేధావి అని కొనియాడారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్లేశం. జయ రాములు. శేఖర్. గ్రామస్తులు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా స్ఫూర్తి దాయక ర్యాలీ





సంగారెడ్డి మేజర్ న్యూస్: సంగారెడ్డి పట్టణం లోని ప్రభుత్వ అతిథి గృహం వద్ద వందలాది మంది ప్రజలు ఒక్కటయ్యారు. చేతుల్లో అంబేద్కర్ ఫొటోలు, నినాదాలు మ్రోగించే పలకలు హృదయాల్లో ఒకే భావం సమానత్వం, సామాజిక న్యాయం కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషిని స్మరించుకోవాలి అనే తపన అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో జరిపిన ఈ ర్యాలీ పాత బస్టాండ్ వరకు సాగింది. విద్యార్థులు, యువకులు, పెద్దలు %-% అందరూ ఒకటై నినాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. "జై భీమ్!" అనే నినాదాలతో మారుమోగింది. పాత బస్టాండ్ చేరాక, అంబేద్కర్ విగ్రహం వద్ద నిలిచిన సమితి సభ్యులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ చూపించిన దారిలోనే నడవాలని వాళ్ల కళ్ళలో స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ, "అంబేద్కర్ కలల్ని నిజం చేయడం మనందరి బాధ్యత. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు, అవకాశాలు ఉండేలా మనం కృషి చేయాలి," అని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి పంబళ్ల ప్రసాద్, అశోక్ కుమార్, మాణిక్, యాదగిరి, వినోద్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. వారి కృషి, సంఘపరమైన చైతన్యం అందరికీ ప్రేరణగా నిలిచింది.

# అంబేద్కర్ జయంతిని అన్ని కులాల వారు నిర్వహించాలి

## డా.ముప్పారం ప్రకాశం సాహసం రాష్ట్ర అధ్యక్షులు

సంగారెడ్డి మేజర్ న్యూస్..... ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజల దిక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలను ఈ దేశంలోని ఓసి బిసి కులాల ప్రజలే నిర్వహించాల్సిన బాధ్యత వారిపై ఉన్నదని సామాజిక హక్కుల సంఘం సాహసం రాష్ట్ర అధ్యక్షులు డా.ముప్పారం ప్రకాశం అన్నారు.అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నేడు సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రకాశం మాట్లాడుతూ ఈ దేశంలోని ఎస్సీ ఎస్టీల కంటే కూడా ఓసీలకి బీసీలకి ఈ దేశ మహిళల కోసమే తన జీవితాన్ని తనకు లభించిన టువంటి హోదాలను త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఓసీల కోసం 51 శాతం రిజర్వేషన్ బీసీల కోసం 27% రిజర్వేషన్ ఎస్సీల కోసం కేవలం 15% రిజర్వేషన్ తీసుకొస్తే ఇవాళ తక్కువ రిజర్వేషన్ పొందుతున్నటువంటి జాతులే అంబేద్కర్ని కొనియాడడం సరైనది కాదన్నారు ఆయన ద్వారా ప్రతిఫలాలు పొందిన సమాజం ఆయన నిర్లక్ష్యం చేయడం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దె సామెతనే నిజమైతదని అన్నారు కాబట్టి బాబాసాహెబ్ అందరివాడని ఆయన ప్రాముఖ్యతను గ్రామ గ్రామానికి తీసుకపోయే బాధ్యత ఈ దేశ ప్రజల అందరి పైన ఉన్నదని ఆయన విగ్రహాలను పూజిస్తే సరిపోదని ఆయన ఆశయాలను ఆచరించిన రోజే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు వివిధ సంఘాల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో ప్రోటోకాల్ దుమారం : మున్సిపల్ కమిషనర్‌పై టీజీఐఐసి ఛైర్మన్ ఆగ్రహం

సదాశివపేట, మేజర్ న్యూస్ : సదాశివపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రోటోకాల్ రగడకు కారణమయ్యాయి. సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ క్రమంలో ఏర్పడిన వ్యవహారం పెద్ద దుమారమే రేపింది. ఈ నేపథ్యంలో తె లంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఐఐసి) ఛైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మున్సిపల్ కమిషనర్‌ను నిలదీశారు. “మేం అధికారంలో ఉన్నాం. మా కంటే ముందుగా పూలదండ వేయడం ఎలా?” అంటూ ఆమె పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేగాక, “మా ప్రభుత్వ హయాంలో మీరు మా నియోజకవర్గంలో ఎమ్మెల్యే పదవిలో ఉన్నప్పుడు ఇలా ముందుగా పూలదండలు వేసిన ఘటనలేదని మీరే గుర్తుంచుకోండి” అంటూ మున్సిపల్ కమిషనర్‌ను కఠినంగా ఎద్దేవా చేశారు.ఈ తరహా ఘటనలు మరల పునరావృతమైతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అంబేద్కర్ జయంతి వేదికగా ఈ ప్రోటోకాల్ వివాదం తీవ్ర చర్చకు దారితీసింది. అధికార పార్టీ నేతల మధ్య ఉద్భవించిన ఈ విభేదం స్థానికంగా రాజకీయ వేడి పెంచింది.



# దళారులను నమ్మి మోసపోవద్దు : పీఏసీఎస్ ఛైర్మన్ అంజిరెడ్డి



చిన్నశంకరంపేట:మేజర్ న్యూస్.... దళారులను ప్రైవేటు వ్యాపారస్తులను నమ్మి రైతులు మోస పోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లోనె రైతులు పండించిన ధాన్యాని విక్రయించుకోవాలని చిన్న శంకరంపేట మండల కేంద్ర పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ అంజిరెడ్డి అన్నారు.

### : కామారంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

సోమవారం నాడు మండల పరిధిలోని కామారం గ్రామం మరియు కామారం తండా ల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి న అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, సీరియల్ ప్రకారం తూకం పెట్టుకోవాలని A గ్రేడ్ వడ్లకు 2,320, B గ్రేడ్ వడ్లకు 2,300 రూపాయలు మరియు సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కు 500 బోనస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో కామారం తాజా మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి యాదవ్ పంచాయతీ కార్యదర్శి సుహాసిని వార్డు సభ్యులు సంతోష్ ఆంజనేయులు సొసైటీ సెక్రటరీ రమేష్ నాయక్, హలావాత్ మోహన్ నాయక్, రాంలు నాయక్, మున్యా,సేనాపతి,భిక్షపతి, రవిచంద్,శివరం,రవీందర్ నాయక్,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల చరిత్రను చదవాలి

- మహనీయుల చరిత్ర చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుంది
- డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన

:టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం డా. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద ఆయన చిత్ర పటానికి, టి జి ఐ ఐ సి ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు .ఈ సందర్భంగా టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడారు ... ప్రతి ఒక్కరూ మహనీయుల చరిత్ర చదవాలని, మహనీయుల చరిత్ర వల్ల జ్ఞానం పెరుగుతుందని తెలిపారు.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసి ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ గారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని హితవు పలికారు.మహిళల అభివృద్ధి, సమానత్వం కోసం అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని ఆమె తెలిపారు.అన్ని వర్గాల లో సామాజిక రుగ్మతలను రూపుమాపడాన్నారు.సామాజిక వివక్ష లేని సమాజమే నిర్మించాలని కోరారు.

ప్రపంచవ్యాప్తంగా బిఆర్ అంబేద్కర్ అంటే ఎనలేని గుర్తింపు ఉందని ఆయన చేసిన సేవలు ఆయన పోరాటాల వల్ల అనేక అంతరాలు తొలగి పోయాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, ఎస్సీఈడీ





కార్పొరేషన్

అధికారి రామాచారి, బీసీ అభివృద్ధి అధికారి జగదీష్, గ్రంథాలయ సంస్థల అధ్యక్షుడు అంజయ్య, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, జిల్లా అధికారులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు ,విద్యార్థిని విద్యార్థులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి విగ్రహ భూమి పూజ



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామంలో శివాజీ విగ్రహ భూమి పూజ చత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కొల్చారం బస్ స్టాప్ నుండి కొల్చారం గ్రామంలోకి వెళ్లే రోడ్ లో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టి చత్రపతి విగ్రహ భూమిపూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘమిత్ర యువజన సంఘం చత్రపతి యువసేన సంఘాలు కొల్చారం యువత ఈ కార్యక్రమంలో పాల్గొని జై చత్రపతి జై శివాజీ అని నినాదాలు చేసి స్వీట్లు పంచుకున్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## ఆయన ఆశయాలు కొనసాగిద్దాం : సిఐ వెంకటేశం



కొండాపూర్ మేజర్ న్యూస్: డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కొండాపూర్ లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత దేశానికి దిక్సూచి బడుగు బలహీన వర్గాల కోసం రిజర్వేషన్ కల్పించిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆయన ఆశయ సాధన కోసం సైనికులమై పనిచేయాలని సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన గొప్ప మేధావి అని కొండాపూర్ సిఐ వెంకటేశం తెలిపారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్.

# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ : డిఆర్ఓ భుజంగరావు

## విద్యను అందరికీ చేరువ చేయడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఆదర్శప్రాయమైనది.



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి.....సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అంబెద్కర్ జయంతి సందర్భంగా, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, ఏ ఎస్ పి మహేందర్, డిఎంహెచ్వో శ్రీరామ్, మెప్మా పీడీ ఇందిరా, టీఎన్జీవోస్ అధ్యక్షుడు దొంతి నరేందర్, సెక్రెటరీ రాజ్ కుమార్, కుల సంఘ నాయకులతో కలిసి డిఆర్ఓ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబెడ్కర్ గారి పుట్టిన రోజు సందర్భంగా ఆయన్ను స్మరించుకుంటూ గర్వంగా ఉందని . సామాజిక సమానత్వం, మానవ హక్కులు మరియు ఆయన పోరాటం చేశారని, అందరికి అంబెడ్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను కాపాడుకుందాం. అని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు.మహనీయుల సిద్దాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు..